# పారిశ్రామిక వేత్తలకు కొలువు ఏపీ

## 'బిజినెస్ విజార్డ్స్ ఆఫ్ ఏపీ' ఆవిష్కరణ

సిటీబ్యూరో, న్యూస్‌లైన్

రాష్ట్రంలోని ప్రముఖ వ్యాపార వేత్తల స్ఫూర్తిగాథలన్నీ కూర్చి ఇండియా టుడే 'బిజినెస్ విజార్డ్స్ ఆఫ్ ఏపీ' పేరిట పుస్తకాన్ని రూపొందించింది. మంత్రి గీతారెడ్డి గురువారం సాయంత్రం తాజ్‌కృష్ణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ఎంతో మంది ప్రముఖ పారిశ్రామిక వేత్తలకు ఆంధ్రప్రదేశ్ నెలవన్నారు. రాష్ట్రాసర్వతో ముఖాభివృద్ధికి వీరు చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఇండియాటుడే వీరి స్ఫూర్తిగాథలన్నీ ఒక్కచోట చేర్చి వారికి సముచిత గుర్తింపు నివ్వటం మంచి ప్రయత్నమన్నారు. ప్రభుత్వం సైతం ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహాన్ని ఇస్తోందన్నారు. దివంగత సీఎం వైఎస్ఆర్ సారథ్యంలోనూ, ప్రస్తుత ముఖ్యమంత్రి రోశయ్య ప్రభుత్వం కూడా పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా వ్యవహరింస్తోందని తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు తగిని మౌలిక వసతులను ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాటుచేసిందని వివరించారు. కార్యక్రమంలో ఇండియా టుడే చీఫ్ ఎడిటర్ అమర్‌నాథ్ మీనన్, శ్రీనివాస్ బాబు, రాముసెహనాయి, పుస్తక రచయిత మాథ్యూ ఆంథోని, పుస్తకంలో పేర్కొన్న 18 మంది పారిశ్రామిక వేత్తలు, ఇండియా టుడే సిబ్బంది పాల్గొన్నారు.


పుస్తకావిష్కరణలో పారిశ్రామిక వేత్తలతో మంత్రి గీతారెడ్డి